

క్రైస్తవ మాసపత్రిక
కృపా వాక్యము
www.preachers training school.in
నవంబరు
2024

Editor:

**Dr. K.G. Kumar,** Founder, President & Director, Preachers Training Schools

ఈ సంచికలో . . .


1. The Eldership - పెద్దలు వారి పేర్ల ప్రాముఖ్యత - కె.జి. కుమార్

2. నీ సహవాసము ఎవరితో? - డి. శ్రీధరరావు

3. క్రైస్తవుడా నీవు ప్రార్థన చేయుటలో నిలకడగా ఉన్నావా? - పి. చంద్రశేఖర్

4. ఓ జీవన నేస్తమా జాగ్రత్త ! - 133 - కె. సంధ్యారాణి

5. యేసుక్రీస్తు ఈ లోకమునకు ఎందుకు వచ్చెను? - కె.జి. కుమార్


## OWNERSHIP INFORMATION:


| | | |
|---|---|---|
| Publisher | : | Dr. K.G. Kumar |
| Printer | : | Mr. G. Venkateswarao |
| Owner | : | Dr. K.G. Kumar |
| Printing Press | : | Near Pindala Tank<br>Jawahar Street<br>Kakinada-533003 |
| Place of Publication | : | Turangi, Kakinada-533 016<br>D.No.7-113, Ravindranagar,<br>Turangi, Kakinada-533 016,<br>E.G.Dist., A.P., |
| Periodicity of Publication<br>& Language | : | Monthly, Telugu & English |
| Nationality | : | Indian |

సింగిల్ కాపీ : 20/- సంవత్సరపు చందా : 200/- జీవితకాలపు చందా : 1500/-

మీచందాను ఈ దిగువ బ్యాంకు అకౌంట్కైనను పంపవచ్చును

**ది సౌత్ ఇండియన్ బ్యాంక్, కాకినాడ**

RTGS Code: SIBL0000126 , అకౌంట్ నెం. 0126053000006977

ఫోన్ పే నెం. 9441754711



కృపావాక్యము మాసపత్రిక కావలసినవారు చందా పంపవలసిన చిరునామా

ఎడిటర్, కృపావాక్యము cell: 9849031095, 9441754711

రవీంద్రనగర్, తూరంగి

కాకినాడ-533016, తూ.గో.జిల్లా, ఆం.ప్ర., ఫోన్: 2342125

Email: kedarisetti_2000@yahoo.com

Website: www.preacherstrainingschool.in

# క్రీస్తువార్త

CHURCH OF CHRIST

Pleading for the Unity of Brotherhood

క్రీస్తుసంఘము. మత్త. 16:18, ఎఫె. 1:22,23, కొల. 1:18,24, రోమా 16:16

సంపుటి 27 నవంబరు 2024 సంచిక 11


## The Eldership

### పెద్దలు వారి పేర్ల ప్రాముఖ్యత

I. పేర్లువాటియొక్క ప్రాముఖ్యతలు

ముఖ్యముగా గ్రీకుభాషలో గ్రీకు క్రొత్తనిబంధనలో మూడు మాటలు గలవు అవి ఇంగ్లీషులోనికి ఆరు మాటలుగా తర్జుమా చేయబనవి. అవి ఏవనగా 1. PRESBUTEROS(ప్రస్‌బిటరస్) 2. EPISKOPOS(ఎపిస్కొపస్) 3.POIMEN

1. PRESBUTEROS:- "PRESBYTER" లేక "ELDER" దీనికి ఒకే అర్ధమును మనము చూడగలము. అది వయస్సు గలవాడు, పెద్దవాడు; వయస్సు అధికారములో పెద్దవాడు (Advanced in life; an Elder, a Senior)
2. EPISKOPOS:- "BISHOP" లేక "OVERSEER" అర్ధమేమనగా! ఒక వ్యక్తిని యితరులు చేయు పనిపై అధికారిగా నియమించి అది సరిగా జరుగునట్లు చూచుట, "సంరక్షకుడు" "పై విచారణకర్త" "పై విచారణ చేయు అధికారి.
3. POIMEN:- "PASTOR" లేక "SHEPHERD" యీ మాట G.N.T.లో 18సార్లు కనబడెను. యీ మాట ఒకే ఒక్కసారి అది ఎఫె. 4:13 కాపరులను

**II.** పైన చెప్పబడిన మాటలు ఒకే వ్యక్తి మరియు హోదాకు చెందినదిగా వున్నవి. బిషప్ లేక పాస్టర్‌ను గూర్చి చాలామంది వేరువేరుగా తలంచుచుందురు మరియు మతశాఖలనుబట్టి అని వారు తలంతురు.

1. అపొ. 20:17-28 గ్రీకులో ఒకే ఒక వ్యక్తి చెందినట్లు తెలియుచున్నది. 17వ వచనములో ఎల్డర్స్ అను మాటలో ఎఫెస్సీ సంఘములో పిలుచుచున్నాడు. 18వ వచనములో మొదట వారు మిలేతులో కలిసికొన్నప్పుడు ఆ మాటలు 35 వచనము వరకు సాగెను. కాని 28 వచనములో బిషప్‌లే అధ్యక్షులుగా అను మాట కనబడుచున్నది. అయితే మనము జాగ్రత్తగా చూచిన యెడల, అపొస్తలుడు ముందు పెద్దలనియు (ఎల్డర్స్) మరియు వారిని పరిశుద్ధాత్మ అధ్యక్షులుగా చేసే పని (బిషప్స్) కనుక ఆ విధముగా బిషప్స్ అనినా, ఎల్డర్స్ అనినా ఒకే అర్థమిచ్చుచున్నది. కనుక An Elder (Presbateros) అలాగునే బిషప్ లేక (Episkopos) అనగా ఒకే అర్థమిచ్చుచున్నది మరియు ఒకే వ్యక్తికి అపొ.కా. 20-28లో FEED అను మాట తెలుగులో కాయుటకు అని వ్రాయబడెను కాని అక్షరము పోషించుట FEED లేక పోషించుట అను గ్రీకు పదము POIMAINO దీనికి (Verb Form) అనగా క్రియాపదము POIMEN దీనిని ఇంగ్లీషులో Pastor లేక Shepherdగా తర్జుమా చేసిరి. కనుక Shepherds Shepherd the flock అనగా మందను కాయువాడు దానిని సంరక్షించును లేక మంద గలవాడు ఆ మందను పోషించును మరియు Pastors Pastor the Sheep అనగా కాపరి గొఱ్ఱెలను కాయును; ముఖ్యముగా FEED అను ఇంగ్లీషు మాట Pastor లేక Shepherd అను అన్వయించును. పెద్దలు An Elder (Presbateros) లేక అధ్యక్షులు Bishops (Episkopos) వీరు సంఘమును (Poimaino) అనగా (FEED) పోషించును. అనగా ఇవన్నియు ఒకే వ్యక్తికి చెందినవి.

పైన వుదహరించిన మాటలు వాటి అర్థములు మనము చూచునప్పుడు Elder అనగా వయస్సు గలవాడు. బిషప్ అనగా పని జరిగించువాడని, పాస్టర్ అనగా దేవుని సంఘమును ఆత్మీయ అభివృద్ధిపరచువాడని FEED

అనగా యీ సమయములో కాపుదలలో వుంచుట అనుటకంటే వేరే అర్ధము గోచరించదు.

2. 1 పేతు. 5:12లో పైన ఉదహరించిన మూడు మాటలు పేతురు పౌలుతో ఏకీభవించునట్లు మనము చూడగలము. The Elders పెద్దలు (Presbuteros)కు నేను చెప్పునదేమనగా! మందను పై విచారణ చేయుచు దానిని కాయుడి లేక FEED పోషించుడి (POIMAINO).

3. తీతు పత్రిక 1:5-7లో రెండు మాటలు ఉపయోగించబడినవి. 5,6 వచనములలో ఎల్డర్స్ పెద్దలు Presbateros మరియు 7వ వచనములో బిషప్స్ (Episkopos) అని వ్రాయబడినది. కనుక యివి అన్నియు ఒకే అర్ధములో మనకు కనబడుచున్నవి.

4. క్రొత్త నిబంధనలో సువార్తికులను లేక బోధకులను పాస్టర్ (కాపరులుగా) మాట్లాడుట చేసెను. ఇది కేవలము మతశాఖలవారు దీనిని తప్పుడుగా ఉపయోగించుటే కాక సువార్తకునిలోను, బోధకునికి ఏమైన తేడా వున్నదా? అనగా ఒక వ్యక్తి ఒక స్థానిక సంఘమునకు తిమోతివలే బోధించు ఎఫెస్సీలో వున్నట్లు.

క్రొత్త నిబంధనలో ఎఫె. 4:13లో Poimen అను గ్రీకు పదము పాస్టర్‌గా తర్జుమా చేయబడినది. అదే వాక్యమునందు లేక వేరుగానైన, సువార్తికునకు, బోధకునకు, కాపరులకు మధ్య స్పష్టముగా అర్ధము కనబడుచున్నది. బోధకుడు అనువాడు, సువార్తికుడు కాపరి అనువారు, పెద్ద.

మతశాఖలవారు దీనిని వారియొక్క స్వంత ఊహలో ఊహించుకొనుచున్నారు. ఎందుకనగా స్థానిక సంఘములో 1 తిమోతి 3లోను, తీతులోను చెప్పిన అర్హతలుకు సరిపోవువారు లేక వారు బోధకులను, పాస్టరులుగా భావించుచున్నారు. ఎఫె. 4:13లో స్పష్టముగా వివరించినప్పటికి వీరు తప్పుడు పంధాను అనుసరించుచున్నారు. అయితే వారు ఊరూరికి తిరిగి సువార్త చేయువాడు బోధకుడనియు, స్థానిక సంఘములో బోధకుడు, పాస్టరు అని సరిపెట్టుకొనుచున్నాడు. అయితే యీ విషయములో బైబిల్ వేరు. కానీ

యిది కేవలము వారి సిద్ధాంతము మాత్రమే.

క్రొత్త నిబంధనలో బోధకులు, సువార్తికులకు ఏమి వ్యత్యాసము లేదు. వీరికి సంఘములో కొన్ని ప్రత్యేకమైన పనులు గలవు (1 తిమో. 1:3). అదే సంఘమునకు పెద్దలు వున్నట్లు అపొ.కా. 20:17-35 నుండి మనకు తెలియును. ఎఫెసీ సంఘములో తిమోతి పెద్దలతో కలసి పనిచేసినట్లు 2 తిమో. 4:5లో కనబడుచున్నది. యీ సువార్తికుడు ఎఫెసీ సంఘములో వుండి పని చేయుమనునట్లు మనకు కనబడుచున్నది. మరియు ఒక స్థలము నుండి మరియొక స్థలమునకు వెళ్ళమని చెప్పుట లేదు. తీతు 1:5 పౌలుకు తీతుకు ఇదే పని నియమించినట్లు కనబడుచున్నది (అక్కడ అవసరమైన పని చేయుట ముఖ్యముగా)

కనుక సువార్తకుని, తిరిగి బోధించువానితో సమానము చేయరాదు మరియు కాపరిని, స్థానిక సంఘము కాపరి పెద్దలు లేక సంఘమును నడిపించువానితో సమానము చేయరాదు. కాపరి ఒకరు, బోధకు మరియొకడు, కాని సువార్తికుడు, బోధకుడు సమానము చేయకము.

**III.** స్థానిక సంఘముపైన వుండు పెద్దల సంఖ్య. స్థానిక సంఘములో నుండు పెద్దల సంఖ్య ఎల్లప్పుడు బహువచనములో వున్నట్లు చాలా స్పష్టముగా మనకు బైబిల్ బోధించుచున్నది.

(1) అపొ.కా. 14:19 (Iconium) ఈకొనియ

(2) అపొ.కా. 15:2,4,6,22 యెరూషలేము

(3) అపొ.కా. 20:17,28 ఎఫెస్సీ

(4) ఫిలి. 1:1 ఫిలిప్పియా

(5) 1 థెస్స. 5:12 థెస్సలోనికయులు

***

# నీ సహవాసము ఎవరితో

ఓ. శ్రీధరరావు, M.A.,
PT School 9154927278

**మూలవచనము:** అపో.కా. 10:28

**పరిచయము:** ప్రభువునందు ప్రియమైన కృపావాక్యము పాఠకులకు ప్రభువైన యేసుక్రీస్తు నామములో వందనములు. ఈ సంచికలో మన సహవాసము ఎవరితో అనే అంశముపై వాక్యభాగములను పరిశీలింతుము. స్నేహము, సహవాసము అనే పదములు మనము తరచుగా వింటుంటాము. అయితే స్నేహము ఫ్రెండ్‌షిప్ అని సహవాసమును ఫెలోషిప్ అని పిలుస్తాము. అయితే స్నేహము ఇద్దరు లేదా ముగ్గురు వ్యక్తులు అంటారు. అయితే సహవాసము కొంతమంది సభ్యులతో (Group of People) సహవాసము కలిగిఉందుము.

## I. క్రైస్తవునిగా నీ సహవాసము ఎవరితో కలిగి ఉండాలి?

1) **దేవునితో సహవాసము చేయాలి:** (యోబు 22:21) దేవునితో సహవాసము చేసిన యెడల నీకు సమాధానము కలుగును. ఆలాగున నీకు మేలు కలుగును, ఎలీఫజు యోబుకు ప్రత్యుత్తరమిచ్చెను. ప్రియమైనవారలార "సమాధానము కలుగవలెనన్న మేలు కలుగవలెనన్న మన దేవునితో తప్ప మరిఎవరితోను సహవాసము చేయకూడదు" (యోబు 34:9).

2) **యేసుక్రీస్తుతో సహవాసము చేయాలి:** (1 కొరి. 1:9) తండ్రియైన దేవుడు మన ప్రభువైన యేసుక్రీస్తు అను తన కుమారుని సహవాసమునకు మిమ్మును పిలిచిన దేవుడు నమ్మదగినవాడు కనుక మనము ఆ సహవాసము కలిగినవారమై కడవరకు నమ్మకముగా ముందుకు సాగిపోవలెను. మనము పిలువబడిన స్థితిలోనే క్రీస్తుతో సహవాసము కలిగియుందుము (1కొరి.7:24).

3) **పరిశుద్ధాత్మతో సహవాసము కలిగియుండాలి:** (2 కొరి. 13:14) క్రైస్తవునిగా మనకు ఎల్లప్పుడు పరిశుద్ధాత్మతో సహవాసము కలిగియుండుట ఎంతో అవసరము. ఎందుకనగా మన ప్రార్ధనలను, విజ్ఞాపనలను, విన్నపములను దేవునికి తెలియజేయుచు మన పక్షమున తండ్రికి మొఱ్ఱపెట్టుచున్నాడు. అందువలన తప్పకుండా (1 కొరి. 2:10-12, రోమా 8:26-27) పరిశుద్ధాత్మ సహవాసము కలిగిఉండాలి.

4) **క్రైస్తవులతో సహవాసము కలిగియుండాలి**: (కీ. 133:1) సహోదరులు ఐక్యత కలిగి ఉండాలి అనగా సహవాసము కలిగి ఉండాలి. ఆదిమ క్రైస్తవులు (అపొ. 2:42)లో అపొస్తలుల బోధయందు, సహవాసముయందు, రొట్టె విరుచుటయందును, ప్రార్థన చేయుటయందును ఎల్లప్పుడు ఎడతెగక యుండిరి. అన్యోన్య సహవాసము కలిగియుందుము (1 యోహా. 1:3,7).

5) **జ్ఞానులతో సహవాసము కలిగియుండాలి**: (సామె. 13:20) జ్ఞానుల సహవాసము చేయువాడు జ్ఞానము గలవాడగును. మూర్ఖుల సహవాసము చేయువాడు చెడిపోవును. జీవార్థమైన ఉపదేశము అంగీకరించువానికి జ్ఞానులతో సహవాసము లభించును (సామె. 15:31) అనగా (యేసుక్రీస్తు బోధను) అంగీకరించుట.

## II. మన సహవాసము ఎవరితో ఉండకూడదు:-

1) విగ్రహములతో సహవాసము చేయకూడదు. యెహో. 23:7

ఎ) సొలొమోను హృదయమును స్త్రీలు విగ్రహములతట్టు త్రిప్పివేసిరి. 1 రాజు. 11:1, నెహె. 13:26

2) అన్యులతో సహవాసము చేయకూడదు (యోబు 15:9, యెష.2:6, కీ.106:35)

3) కోపచిత్తునితో సహవాసము చేయకూడదు. సామె. 22:24, 24:1

4) తుంటరులతో సహవాసము చేయకూడదు. సామె. 28:7

5) స్త్రీలతో సహవాసము చేయకూడదు. సామె. 31:3

6) దుష్టులతోను, పాపులతోను, అపహాసకులతోను సహవాసము చేయకూడదు. కీ. 1:1-2

## III. ఇంతకి నీ సహవాసము ఎవరితో ఉన్నది?

కొంతమంది క్రైస్తవులు అని చెప్పుకొనేవారు భక్తసింగ్‌గారి సహవాసమనియు లూథర్ సంఘపువారు లూథరన్స్ అనియు మరియమ్మను పూజించువారు కేథలిక్స్ అనియు బైబిలు మిషన్‌వారు దేవదాసుగారి సహవాసమనియు పేర్లు పెట్టుకొనుచూ ఆయా సహవాసములో కొనసాగిపోవుచున్నారు. “అయితే ప్రాణం పెట్టిన క్రీస్తు సహవాసము ఇమడలేకపోవుచున్నారు” ఆజ్ఞను అతిక్రమిస్తున్నారు

"ఆజ్ఞాతిక్రమమే పాపము" (1 యోహా. 3:4) అందువలన దేవుని నుండి వచ్చు ఆశీర్వాదములు కోల్పోవుచున్నారు.

కొంతమంది అయితే సెల్‌ఫోన్‌తోను, టి.వి.తోను సహవాసము చేయుచున్నారు. బైబిలు చదువుట, ప్రార్థన చేయుట, సువార్తను ప్రకటించుట మానివేసి లోకసంబంధమైన వస్తువులతో, ఆటపాటలతో సహవాసము కలిగి ముందుకు సాగిపోవుచున్నారు అట్టి సహవాసము క్రైస్తవునిగా మనకు ఎంతమాత్రము తగదని గ్రహించి దేవుని వాక్యము తెలియజేసిన విధముగా మన సహవాసము కలిగి ముందుకు సాగిపోవుదుము. దేవుడు అట్టి కృపాభాగ్యమునకు అందరికీ దయచేయును గాక.

ఓ మనుష్యుడా మనుష్యుల సహవాసము వదలి క్రీస్తు సహవాసములోనికి రండి అప్పుడు నీవు నీ యింటివారును దేవుని నుండి వచ్చే ప్రతి ఆశీర్వాదములు పొందుదురు.

**క్రీస్తు సహవాసములోనికి ఎట్లు రాగలవు?** వాక్యము విని, విశ్వసించి, మారుమనస్సు పొంది, యేసుక్రీస్తు దేవుని కుమారుడని ఒప్పుకొని పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందుము. అప్పుడు నీవు క్రీస్తు సహవాసమునకు చెందినవాడవు అగుదువు అందరికి వందనములు.

***

పి. చంద్రశేఖర్, M.A., B.D.
PT School 9666526240

ప్రియమైన కృపావాక్యము పాఠకులకు వందనములు ఈ పత్రిక ద్వారా మీకు దేవుని వాక్యమును అందించు అవకాశము నాకు అనుగ్రహించిన దేవదేవునికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మమ్మును ప్రోత్సహించుచున్న సహో॥డా॥ కె.జి.కుమార్‌గార్కి నా కృతజ్ఞతలు పత్రికాముఖముగా తెలియజేయుచున్నాను. ప్రార్థన అనే పదానికి విజ్ఞాపన, విన్నపము, మనవి, అభ్యర్థన లేదా దేవునితో మాట్లాడుట అని అర్థము. ఇది ఆరాధనలో ఒక భాగమే కాకుండా మన అనుదిన జీవితములో ఒక భాగమై యున్నది. ప్రార్థన అనగా మానవుడు దేవునితో సంభాషించుటయై యున్నది. సంఘము స్థాపించబడిన తరువాత మొదటి శతాబ్దపు క్రైస్తవులు "అపొస్తలుల బోధయందును, సహవాసమందును, రొట్టె విరుచుటయందును, ప్రార్థన చేయుట యందును ఎడతెగకయుండిరి" (అపొ.కా 2:42). "ఆత్మవలన ప్రతి సమయము నందును ప్రతివిధమైన విజ్ఞాపనను చేయుము, అందు విషయమై సమస్త పరిశుద్ధుల నిమిత్తమును పూర్ణమైన పట్టుదలతో విజ్ఞాపన చేయుచు మెలకువగా నుండుడి" (ఎఫె. 6:18) "యెడతెగక ప్రార్థన చేయుడి" (1 థెస్స. 5:15). ప్రతి వ్యక్తి ప్రార్థన చేయుట అలవాటు చేసుకొనుట అవసరము. దేవునితో సంభాషించు గొప్ప ఘనత ఒక క్రైస్తవులకు మాత్రమే ఇవ్వబడినది. క్రైస్తవుడు నిత్యము ప్రార్థించవలెను (లూకా 18:1) ఎడతెగక ప్రార్థించవలెను (1 థెస్స. 5:17) పట్టుదల కలిగి ప్రార్థించవలెను (రోమా 12:12) అనుకూల ప్రతికూల సమయములయందు అనగా అన్ని సమయములయందు ప్రార్థించవలెను (ఎఫె. 6:18).

## I. మనము ప్రార్థన చేయునప్పుడు ఏమి చేయాలి?

ఎ. ప్రార్థన చేయునప్పుడు దేవుని స్తుతించాలి:- రాజైన దావీదు కూడను బహుగా సంతోషపడి, సమాజము పూర్ణముగా ఉండగా యెహోవాకు ఇట్లు స్తోత్రములు చెల్లించెను. మాకు తండ్రిగానున్న ఇశ్రాయేలీయుల దేవా యెహోవా, నిరంతరము నీవు స్తోత్రార్హుడవు. యెహోవా భూమ్యాకాశములయందుండు సమస్తమును నీ వశము; మహాత్యమును పరాక్రమమును ప్రభావమును తేజస్సును ఘనతయు నీకే చెందుచున్నవి; యెహోవా, రాజ్యము నీది, నీవు

అందరిమీదను నిన్ను అధిపతిగా హెచ్చించుకొనియున్నావు (1 దిన. 29:10-11, మత్త. 6:9).

<u>బి. ప్రార్థన చేయునప్పుడు దేవునికి కృతజ్ఞత చెల్లించాలి:-</u> "కృతజ్ఞతార్పణలు చెల్లించుచు ఆయన గుమ్మములలో ప్రవేశించుడి కీర్తనలు పాడుచు ఆయన ఆవరణములలో ప్రవేశించుడి" (కీ. 100:4). ప్రతి విషయమునందును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి. ఈలాగు చేయుట యేసుక్రీస్తునందు మీ విషయములో దేవుని చిత్తము (1 థెస్స. 5:16-18).

<u>సి. ప్రార్థన చేయునప్పుడు మన తప్పిదములను, పాపములను ఒప్పుకోవాలి:-</u> "నీ చెవియొగ్గి నీ నేత్రములు తెరచి నీ సన్నిధిని దివారాత్రము నీ దాసులైన ఇశ్రాయేలీయుల పక్షముగా నేను చేయు ప్రార్థన అంగీకరించుము. నీకు విరోధముగ పాపము చేసిన ఇశ్రాయేలు కుమారుల దోషమును నేను ఒప్పుకొనుచున్నాను. నేనును నా తండ్రి యింటివారును పాపము చేసియున్నాము అని నెహెమ్యా దేవునికి ప్రార్థించెను (నెహె. 1:6-7). "మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును" (1 యోహా. 1:9). "మేము చేసిన తిరుగుబాటు క్రియలు నీ యెదుట విస్తరించియున్నవి. మా పాపములు మామీద సాక్ష్యము పలుకుచున్నవి. మా తిరుగుబాటు క్రియలు మాకు కనబడుచున్నవి. మా దోషములు మాకే తెలిసియున్నవని యెషయా ప్రవక్త ఇశ్రాయేలీయుల నిమిత్తము ప్రార్థించెను (యెష. 59:12).

<u>డి. ప్రార్థన చేయునప్పుడు దేవునికి విజ్ఞాపన, యాచన చేయాలి:-</u> "యాచన అనగా అడుక్కొనుట అని అర్థము విజ్ఞాపన అనగా ఒకని పక్షమున వేరొకరు మొఱ్ఱపెట్టుకొనుట. యబ్బేజు అనగా వేదన అని అర్థము. "యబ్బేజు ఇశ్రాయేలీయుల దేవుని గూర్చి మొఱ్ఱపెట్టి-నీవు నన్ను నిశ్చయముగా ఆశీర్వదించి నా సరిహద్దును విశాలపరచి నీ చెయ్యి నాకు తోడుగా ఉండదయచేసి నాకు కీడు రాకుండ దానిలో నుండి నన్ను తప్పించుము అని ప్రార్థింపగా దేవుడు అతడు మనవి చేసిన దానిని అతనికి దయచేసెను" (1 దిన. 4:10).

ఇ. ప్రార్థన చేయునప్పుడు మన అనుదిన అవసరతల కొరకు దేవునిని అడుగవలెను:- ప్రియసహోదరి, సహోదరులారా మన అనుదిన అవసరతల కొరకు ప్రార్థించవలెను. మన తండ్రియైన దేవుడు తన్ను అడుగువారికి ఎంతో నిశ్చయముగా మంచి యీవులనిచ్చును (మత్త. 7:7-11). కొంతమంది బోధకులు, విశ్వాసులు ప్రార్థించరు గనుక వారు దేవునియొద్ద నుండి మంచి యీవులు పొందలేకపోవుచున్నారు.

## II. ప్రార్థన ఎలా చేయకూడదు?

1. తోటివారికి బుద్ధి చెప్పుచున్నట్లుండరాదు:- ప్రార్థన చేయుటకై యిద్దరు మనుష్యులు దేవాలయమునకు వెళ్లిరి. వారిలో ఒకడు పరిసయ్యుడు, ఒకడు సుంకరి. పరిసయ్యుడు నిలువబడి-దేవా, నేను చోరులును అన్యాయస్థులును వ్యభిచారులునైన యితర మనుష్యులవలెనైనను, ఈ సుంకరివలెనైనను ఉండనందుకు నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను. వారమునకు రెండుమారులు ఉపవాసము చేయుచు నా సంపాదన అంతటిలో పదివవయవంతు చెల్లించుచున్నానని తనలో తాను ప్రార్థించుచుండెను. అయితే సుంకరి దూరముగా నిలుచుండి, ఆకాశమువైపు కన్నులెత్తుటకైనను ధైర్యము చాలక రొమ్ము కొట్టుకొనుచు-దేవా పాపినైన నన్ను కరుణించుమని పలికెను" (లూకా 18:9-14).

2. స్వకీయ దురాశలు తీర్చుకొనుటకు ప్రార్థన చేయరాదు:- "మీారడిగినను మీా భోగముల నిమిత్తము వినియోగించుటకై దురుద్దేశముతో అడుగుదురు గనుక మీాకేమియు దొరుకుట లేదు" (యాకో. 4:1-4).

3. దేవుని చిత్తప్రకారము చేయకుండ ప్రార్థించకూడదు:- మత్త. 7:21-23, సామె. 1:27-28

4. ప్రార్థన చేయునప్పుడు వేషధారులవలె ఉండకూడదు:- క్రీస్తు ఇట్లు చెప్పెను "మరియు మీారు ప్రార్థన చేయునప్పుడు వేషధారులవలె ఉండవద్దు; మనుష్యులకు కనబడవలెనని సమాజమందిరములలోను వీధుల మూలలలోను నిలిచి ప్రార్థన చేయుట వారికిష్టము; వారు తమ ఫలము పొందియున్నారని

> నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను ........ మరియు మీరు ప్రార్థన చేయునప్పుడు అన్యజనులవలె వ్యర్థమైన మాటలు వచింపవద్దు, విస్తరించి మాటలాడుటవలన తమ మనవి వినబడునని వారు తలంచుచున్నారు. మీరు వారివలె ఉండకుడి. మీరు మీ తండ్రిని అడుగక మునుపే మీకు అక్కరగా నున్నవేవో ఆయనకు తెలియును'' (మత్త. 6:5-8, 14,15).

ప్రియమైన పాఠకులారా మీ కుటుంబములలో ప్రతిరోజు ప్రార్థించండి, మీ స్థానిక సంఘములలో ప్రార్థించండి. విశ్వాసంతో ప్రార్థన చేయుడి. ప్రార్థన పరిస్థితులను మార్చుతుంది. మీ ప్రార్థన బలమైనదని గ్రహించి ఆసక్తితో ప్రార్థించవలెనని మిమ్మును బ్రతిమాలుకొనుచున్నాను. "పువ్వులు లేని తోట ప్రార్థన చేయని క్రైస్తవ జీవితము వ్యర్థము'' మీకందరికి నా వందనములు (యాకో. 5:15-18).

***

కె. సంధ్యారాణి, B.A.
పి.టి.స్కూల్

కృపావాక్యము చదువరులకు నా హృదయపూర్వక వందనములు.

యౌవనస్తులను గూర్చి మరికొన్ని విషయములను నేర్చుకుందాము.

నీ యౌవనమునుబట్టి ఎవడును నిన్ను తృణీకరింపనియ్యకుము గాని, మాటలోను, ప్రవర్తనలోను, ప్రేమలోను, విశ్వాసములోను, పవిత్రతలోను, విశ్వాసులకు మాదిరిగా ఉండుము (1 తిమో. 4:11,12).

ఈ రోజుల్లో సంఘములో 30 లేక 40 మంది యౌవ్వనస్తులు వుంటే అందులో ఒక్కరు కూడా విశ్వాసులకు కాని లేక తనతోటి యౌవ్వనులకు గాని మాదిరిగా ఉండుటలేదు. కారణం అందరు ఎలాంటి బట్టలు వేసుకుంటే నేను అలాంటి బట్టలే వేసుకోవాలని ఇతరులు ఎలాంటి క్రొత్త ట్రెండ్‌ఫాలో అయితే నేను కూడా అదే ట్రెండ్‌ఫాలో అవ్వాలని అనుకుంటున్నారు కానీ ఎవరూ కూడా దేవునికి ఇష్టమైనట్లు బ్రతుకుటలేదు.

ఇంకా విచారమైనటువంటి సంగతేమిటంటే సువార్తికుని పిల్లలు కూడా లోకాన్నే అనుసరిస్తున్నారు కానీ సంఘములో వున్నవారికి మాదిరిగా వుండుటలేదు. కారణం తల్లులు తమబిడ్డలకు ఎటువంటి వస్త్రాలు వేసుకోవాలో నేర్పించుటలేదు. ముఖ్యముగా సువార్తికురాలు అన్ని విషయములలో సంఘానికి మాదిరిగా వుండుటయే కాక తనబిడ్డలను కూడా మాదిరికరంగా మార్చాలి అలాగు చేయనట్లయితే ఆ సువార్తికునికి సంఘములోను, సమాజములోను గౌరవం వుండదు.

ప్రతి సువార్తికురాలు అనుకోవాలి నా భర్త ఒక దైవజనుడు ఆయనే అందరికి నీతులు చెపుతూ పరలోక మార్గాన్ని వారికి చూపిస్తున్నప్పుడు ఆయన భార్యగా నేను ఎలాగున వుండాలి, నా వస్త్రధారణ ఎలాగున వుండాలి, నా బిడ్డలు ఎలాగున వుండాలి అని నిత్యము ఆలోచన చేయాలి.

మనముందు విశ్వాసులు బాగానే మాట్లాడుతారు అమ్మగారు అని కాని మన వెనుక మనల్ని గూర్చి ఎన్ని మాట్లాడుకుంటారో మనము ఊహించలేము. మా అయ్యగారు వాక్యము బాగానే చెపుతారు ఆయన భార్య, పిల్లలు మాత్రము సరిగా

వుండరు. ఇది ఒక సేవకునికి ఎంత అవమానకరము ఆలోచన చేయండి. డబ్బును బట్టి జనులు మనల్నిగూర్చి గొప్పగా మాట్లాడుకోరు, మన క్యారెక్టర్‌నుబట్టే మనల్ని గౌరవిస్తారు. అలాగుననే బిడ్డలకు తల్లిగా నీవు నేర్పించాలి మీ నాన్నగారు ఒక దైవజనుడు కనుక నీకిష్టమొచ్చినట్లుగా నీవు వుంటే కుదరదు అని వారిని చిన్ననాటినుండే దేవుని భయముతో పెంచగలిగితే వారు యౌవ్వనులైనప్పుడు పడిపోకుండా వుంటారు, యౌవ్వనేచ్ఛలనుండి యోసేపువలే పారిపోతారు.

చాలామంది యౌవ్వనులు వారి వయస్సునుబట్టి, బలాన్ని, అందాన్నిబట్టి అతిశయిస్తూ వుంటారు. ఇదే శాశ్వతమని భావిస్తూ వుంటారు కానీ దేవుని వాక్యము ఏమి చెబుతుందో యౌవ్వనులను గూర్చి ఒక్కసారి చూద్దాం.

యౌవనుడా, నీ యౌవనమందు సంతోషపడుము, నీ యౌవనకాలమందు నీ హృదయము సంతుష్టిగా ఉండనిమ్ము, నీ కోరికచొప్పునను నీ దృష్టియొక్క యిష్టము చొప్పునను ప్రవర్తింపుము; అయితే వీటన్నిటినిబట్టి దేవుడు నిన్ను తీర్పులోనికి తెచ్చునని జ్ఞాపక ముంచుకొనుము; లేతవయస్సును నడిప్రాయమును గతించిపోవునవి గనుక నీ హృదయములోనుండి వ్యాకులమును తొలగించు కొనుము నీ దేహమును చెరుపుదాని తొలగించుకొనుము (ప్రసంగి 11:9,10).

ప్రియసోదరీ మన జీవితకాలము బహు చిన్నది. అందులో యౌవ్వనమనేది బహు స్వల్పకాలము కనుక ఈ స్వల్పకాలమునుబట్టి అతిశయిస్తూ, మనస్సుకు నచ్చినట్లుగా శరీర కోర్కెలను నేరవేర్చుకుంటూ పోతే ఇదిగో ఒక కాలం వస్తుంది అది మన మరణము. అప్పుడు మనము చేసిన చెడ్డకార్యములన్నియు కూడా తీర్పులోనికి వస్తాయని ప్రతి యౌవ్వనస్తులు గుర్తించుకోవాలి.

అన్యులవలే మన ఇష్టమొచ్చినట్లు జీవించక, దేవుడు మనల్ని ఈ భూమిమీద వుంచినందుకు ప్రతి ఒక్కరిపట్ల ఆయనకు ఒక ప్రత్యేకమైన ఉద్యేశం వుంది కనుక మనం పరలోకము వెళ్లాలంటే మన యిష్టం ఈ భూమిమీద జరిగించక, ఆ మహాదేవున్ని చిత్తాన్ని నెరవేర్చేవారముగా వుండాలి.

యౌవ్వనస్తులే దేవుని పనిని బలముగా చేయుదురు కనుక ఈ యౌవ్వన జీవితమును ప్రభువుకు అర్పించి, పవిత్రముగా ఆయన కొరకు జీవించినప్పుడు ఆయన మెండైన దీవెనలు బహుగా వుంటాయి అని గుర్తెరిగి ముందుకు సాగుదాం.

# యేసుక్రీస్తు ఈ లోకమునకు ఎందుకు వచ్చెను?

**మూలవాక్యము:**

నా యిష్టమును నెరవేర్చుకొనుటకు నేను రాలేదు; నన్ను పంపినవాని చిత్తము నెరవేర్చుటకే పరలోకమునుండి దిగివచ్చితిని. ఆయన నాకు అనుగ్రహించిన యావత్తులో నేనేమియు పోగొట్టుకొనక, అంత్యదినమున దాని లేపుటయే నన్ను పంపినవాని చిత్తమై యున్నది. కుమారుని చూచి ఆయనయందు విశ్వాసముంచు ప్రతివాడును నిత్యజీవము పొందుటయే నా తండ్రి చిత్తము; అంత్యదినమున నేను వానిని లేపుదును (యోహా. 6:38-40).

**ముఖ్యఉద్దేశ్యము:**

పాపులను రక్షించుటకు క్రీస్తుయేసు లోకమునకు వచ్చెను. 1 తిమో. 1:15

**ఉపోద్ఘాతము:**

1) యేసు అనగా తన ప్రజలను వారి పాపముల నుండి ఆయనే రక్షించును గనుక ఆయనను యేసు అందురు. మత్త. 1:21
2) క్రీస్తు అనగా అభిషిక్తుడు. మత్త. 1:21
3) క్రీస్తు సృష్టికర్త సమస్తము ఆయన మూలముగా కలిగెను. యోహా. 1:2
4) ఆయన అదృశ్య దేవుని స్వరూపియై సర్వసృష్టికి ఆదిసంభూతుడై యున్నాడు. కొల. 1:15. దీని నిరూపణ కీ. 89: 27, ప్రక. 3:14 అనగా మొదటి కుమారుడు.
5) మానవులు కూడా దేవుని కుమారులే. యోహా. 10:35.
6) ఈ కుమారులు తిరుగుబాటు చేసి పాపము చేయుగా వారిని సమాధానపరచుటకు ఆయన వచ్చెను. ఎఫె. 2:14-18.
7) క్రీస్తు సమాధానకర్తగా షిలోహు. ఆది. 49:10.
8) సిలువవలన ద్వేషమును సమాప్తి చేసి ఉభయులను (యూదులు, అన్యజనులను) ఏకము చేయుటకు క్రీస్తుయేసు వచ్చెను. ఎఫె. 2:14.

**చర్చనీయాంశము:**

I. యేసుక్రీస్తు ఎందుకు లోకమునకు వచ్చెను

1) అత్యంత ప్రాముఖ్యమైన విషయము ఏమనగా! దేవుని కానక నశించుచున్నవారిని దేవునివైపుకు త్రిప్పుటకు లేక దేవుని గూర్చి బోధించుటకు. యోహా. 1:18, మత్త. <u>11:27</u>

2) గొర్రెలకు సమృద్ధియైన జీవము నొందుటకు. యోహా. 10:10

3) నీవు నేను నశించిపోకూడదని. లూకా 19:10

II. ఆయన అభిషేకించబడి ఈ లోకమునకు వచ్చిన కారణము ఏమనగా

1) నిత్యజీవము అనుగ్రహించుటకు. యోహా. 6:38-40

2) క్రీస్తునందు విశ్వాసముంచువాడు నిత్యజీవము గలవాడు. యోహా. 6:47,53

3) మానవుడు పరలోకము చేరవలెనన్నా క్రీస్తు భూలోకమునకు రావలెను. యోహా. 14:6

4) నిత్యత్వము పొందువారికి మాదిరిగా నుండుటకు. 1 పేతు. 2:21

III. పాపులను మార్చుటకు క్రీస్తు లోకమునకు వచ్చెను.

1) పాపులను రక్షించుట క్రీస్తుయేసు లోకమునకు వచ్చెను. 1 తిమో. 1:15

2) పాపుల కొరకే గాని నీతిమంతుల కొరకు కాదు. మత్త. 9:13

3) నశించిన దానిని వెదకి రక్షించుటకు. లూకా 19:10

4) పాపుల కొరకు చనిపోవుటకు. రోమా 5:8

5) పాపమును తీసివేయుటకు. 1 యోహా. 3:5

6) పాపముల విషయములో శుద్ధీకరణ చేయుటకు ఆయన వచ్చెను. హెబ్రీ 1:4

7) లోకపాపములను మోసుకొనుపోవుటకు. 1 యోహా. 2:2, 1 పేతు. 1:19, హెబ్రీ 2:17, 9:28

**<u>ముగింపు:</u>**

1) క్రీస్తు యేసును ఉపేక్షించువాడు తన్ను తాను ఉపేక్షించుకొని నిత్య జీవమును కోల్పోవును.

2) కాబట్టి నేడే రక్షణ దినము అనుకూలపు సమయము. 2 కొరి. 6:1-2

3) నమ్మి బాప్తిస్మము పొందువాడు రక్షింపబడును నమ్మనివానికి శిక్ష విధింపబడును మార్కు. 16:16.

చెప్పండి ప్రోత్సహించండి పంపించండి

# ఉచిత బైబిల్ ట్రైనింగ్

## పురుషులకు, స్త్రీలకు అడ్మిషన్స్ జరుగుచున్నవి

→ 1 సం॥ **(D.Th.)** లేదా 2 సం॥ **(B.Th.)** తెలుగు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు
విద్యార్హతలు : పదవ తరగతి ఫెయిల్ లేక ఆ పైన

→ 1 సం॥ **(D.Th.)** లేదా 3 సం॥ **(B.B.S. or B.D.)** ఇంగ్లీషు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు
విద్యార్హతలు : ఇంటర్ ఫెయిల్ లేక ఆ పైన
**(గ్రీకు, ఇంగ్లీషు నేర్పుట మా ప్రత్యేకము)**

**చేతివృత్తులు** : 1) టైపు 2) టైలరింగ్ 3) కంప్యూటర్ 4) టి.వి. & సెల్‌ఫోన్ నేర్పబడును.

→ **నెలకు 5 రోజుల బైబిల్ ట్రైనింగ్**

వయస్సుతో సంబంధం లేదు, సంఘబేధం లేదు, అన్ని మతశాఖలవారికి మా ఆహ్వానం
పెండ్లి అయినవారు, సంఘకాపరులు లేక సువార్తికులకు మాత్రమే
విద్యార్హతలు : పదవ తరగతి లేక ఆ పైన

**ఒరిజనల్ టి.సి. లేదా మార్క్‌లిస్ట్‌గాని తప్పనిసరిగా తీసుకొనిరావలెను**

## అందరికి నెలసరి స్టైఫండ్ రూ.600

**అందరికి ఉచిత భోజనము, వసతి ఏర్పాటుచేయుబడును**

స్తుతులు చెల్లింపు (?) 

**ఆసక్తి గలవారు ఈ క్రింది చిరునామాను సంప్రదించండి**
డైరెక్టర్, పి.టి.స్కూలు, తూరంగి, కాకినాడ-16
ఫోన్: 0884-2342125, సెల్: 9849031095
email: **kedarisetti_2000@yahoo.com**
website: www.preacherstrainingschool.com